Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 17] AMARAVATI, FRIDAY, 16th SEPTEMBER, 2022.

## NDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th September, 2022.

## L. A. Bill No. 17 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH UNIVERSITIES ACT, 1991; THE JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITIES ACT, 2008; THE DR. Y.S.R. ARCHITECTURE AND FINE ARTS UNIVERSITY ACT 2008; DR. ABDUL HAQ URDU UNIVERSITY ACT, 2016; AND THE CLUSTER UNIVERSITY (KURNOOL) ACT, 2019.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of the Republic of India as follows, -

1. (1) This Act may be called the Andhra Pradesh Universities Acts (Amendment) Act, 2022. Short Title and commencement.

(2) It shall be come into force on such date as the Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint.

**2. In the Andhra Pradesh Universities Act, 1991, -** Substitution of Section 43 and omission of Section 43A.

(i) for Section 43, the following shall be substituted, namely, -

"**43.**Constitution of Selection Committee: There shall *be a Selection Committee constituted, in regard to the appointment of teachers of the University, either* Act 4 of 1991.

*(i) by direct recruitment;*

*or*

*(ii) by promotion through selection under the Career Advancement Scheme;*

*as notified by the Government from time to time, not inconsistent with the Regulations issued by the concerned Regulatory Body such as UGC, AICTE etc. "*

(ii) Section 43A shall be omitted.

Amendment of the Schedule-I.
Act 30 of 2008.

**3.** In the Jawaharlal Nehru Technological Universities Act, 2008, in the Schedule-I under sub-heading "II.AUTHORITIES OF THE UNIVERSITY", for Clause "V", the following shall be substituted, namely,-

**V. Selection Committee:** There shall be a Selection Committee constituted, in regard to the appointment of teachers of the University, either

*(i) by direct recruitment;*

*or*

*(ii) by promotion through selection under the Career Advancement Scheme;*

*as notified by the Government from time to time, not inconsistent with the Regulations issued by the concerned Regulatory Body such as UGC, AICTE etc. "*

Amendment of the Schedule.
Act No.31 of 2008.

**4.** In Dr. Y.S.R. Architecture and Fine Arts University Act, 2008, in the Schedule under sub-heading "II.AUTHORITIES OF THE UNIVERSITY", for Clause "V", the following shall be substituted, namely,-

**"V. Selection Committee:** There shall be a Selection Committee constituted, in regard to the appointment of teachers of the University, either

(i) by direct recruitment;

or

*(ii) by promotion through selection under the Career Advancement Scheme;*

*as notified by the Government from time to time, not inconsistent with the Regulations issued by the concerned Regulatory Body such as UGC, AICTE etc."*

Amendment of Sections 17, 40, 41 and 42.
Act 13 of 2016.

**5.** In the Dr. Abdul Haq Urdu University Act, 2016,-

(i) In Section 17, in sub-section (1), under Class I - Ex-officio members, for clauses (b) and (c), the following shall be substituted, namely,-

*"(b) the Secretary to Government in the Higher Education Department or an Officer in the Higher Education Department nominated by the Government;*

*(c) the Secretary to Government in the Finance Department or an Officer in the Finance Department nominated by the Government;"*

(ii) In Section 40, for sub-section (4), the following shall be substituted namely,-

*"(4) The qualifications and selection criteria for appointment of teachers of the University, either*

*(i) by direct recruitment;*

*or*

*(ii) by promotion through selection under the Career Advancement Scheme;*

*shall be as notified by the Government from time to time, not inconsistent with the Regulations issued by the concerned Regulatory Body such as UGC, AICTE etc*

(iii) In Sections 41 and 42, for the words and expressions "prescribed by the University Grants Commission (UGC) in its Regulations", the words and expressions "notified by the Government from time to time, not inconsistent with the Regulations issued by the concerned Regulatory Body such as UGC, AICTE etc.," shall be substituted.

**6. In the Cluster University (Kurnool) Act, 2019,-**

Amendment of Sections 17, 41 and 42.

Act 13 of 2020.

(i) In Section 17, in sub-section (1), for clauses (b) and (c) the following shall be substituted, namely,-

*"(b) the Secretary to Government in the Higher Education Department or an Officer in the Higher Education Department nominated by the Government (ex-officio);*

*(c) the Secretary to Government in the Finance Department or an Officer in the Finance Department nominated by the Government (ex-officio);"*

(ii) In Section 41, for sub-section (7), the following shall be substituted, namely,-

**"(7)** *The qualifications and selection criteria for appointment of teachers of the University, either*

*(i) by direct recruitment;*

*or*

*(ii) by promotion through selection under the Career Advancement Scheme;*

*shall be as notified by the Government from time to time, not inconsistent with the Regulations issued by the concerned Regulatory Bodies such as UGC, AICTE etc. "*

(iii) For Section 42, the following shall be substituted, namely,-

"There shall be a Selection Committee constituted, in regard to the appointment of teachers of the University, either

*(i) by direct recruitment;*

*or*

*(ii) by promotion through selection under the Career Advancement Scheme;*

*as notified by the Government from time to time, not inconsistent with the Regulations issued by the concerned Regulatory Body such as UGC, AICTE etc."*

## STATEMENT OF OBJECTS AND REASONS

The constitution of the Selection Committee prescribed with regard to the appointment of Professors, Associate Professors and Assistant Professors is not uniform in some Acts of the Universities in the State and it has to be consistent with the relevant regulations issued from time to time by the concerned Regulatory bodies such as UGC, AICTE etc.

Thus, for maintenance of standards in Higher Education by the Universities in the State, the Government intends that the appointment of teachers of the University either by direct recruitment or by promotion through selection under Career Advancement Scheme (CAS) shall be on the basis of selections by the duly constituted Selection Committees as notified by Government from time to time not inconsistent with the regulations issued by the concerned Regulatory bodies such as UGC, AICTE etc.

Further, various Acts of the Universities in the State prescribed the composition of the Executive Councils with Secretary to Government in the Higher Education and Finance Departments as ex-officio members. However, in some of the Acts, there is no provision for nominating an officer of the Department in place of the Secretary unlike in AP Universities Act, 1991.

In view of the above, the Government intends to amend the respective Sections/Schedules of the Acts to avoid ambiguity and to bring uniformity in the composition of the Selection Committees for appointment of teachers of the University either by direct recruitment or by promotion through selection under CAS and also to bring uniformity to provide for nomination of Officers in Higher Education and Finance Departments to the Executive Councils of various Universities in the State.

This Bill seeks to give effect to the above decisions.

**BOTCHA SATYANARAYANA**
**Minister for Education**

## MEMORANDUM UNDER DELEGATED LEGISLATION

Clauses 1(2), 2, 3, 4, 5, and 6 of The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2022 authorizes the Government to issue notifications and to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of this Act. The notification so issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of Legislature of the State and will be subject to any modification made by the Legislature.

The above provisions of the Bill regarding Delegated Legislation are thus of a normal type and are mainly intended to cover matters of procedure.

**BOTCHA SATYANARAYANA**
*Minister for Education*

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Universities Acts (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**BOTCHA SATYANARAYANA**
*Minister for Education*

**P. BALAKRISHNAMACHARYULU,**
*Secretary to State Legislature.*

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, మార్చి నెల, 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 17వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991; జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008; డా॥ వై.ఎస్.ఆర్. ఆర్కిటెక్చర్ మరియు లలితకళల విశ్వవిద్యాలయ చట్టము, 2008; డా॥ అబ్దుల్ హఖ్ ఉర్దూ విశ్వవిద్యాలయ చట్టము, 2016; మరియు క్లస్టర్ విశ్వవిద్యాలయ (కర్నూలు) చట్టము, 2019ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టముల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991లో,- 43వ పరిచ్ఛేదమును ఉంచుట మరియు 43ఏ పరిచ్ఛేదమును వదిలివేయుట. 1991లోని 4వ చట్టము.

(i) 43వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"43. ఎంపిక కమిటీ ఏర్పాటు: విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకమునకు సంబంధించి ఒక ఎంపిక కమిటీ-

(i) ప్రత్యక్ష నియామకము ద్వారా గాని;

లేదా

(ii) వ్యాసంగ పురోగమన పథకము క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలన గాని;

- ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచింపబడినట్లుగా, యుజిసి, ఎఐసిటిఇ మొదలగునటువంటి సంబంధిత క్రమబద్ధీకరణ నికాయము ద్వారా జారీచేయబడిన నిబంధనలకు అసంగతము కానట్టి విధముగా ఏర్పాటు చేయబడవలెను."

(ii) 43ఏ పరిచ్ఛేదమును వదిలి వేయవలెను.

3. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008లోని అనుసూచి-Iలో ఉప-శీర్షిక "II. విశ్వవిద్యాలయ ప్రాధికార సంస్థలు" క్రింద ఖండము "V"కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను. అదేదనగా,- అనుసూచి-Iకి సవరణ. 2008లోని 30వ చట్టము.

"V. ఎంపిక కమిటీ : విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకమునకు సంబంధించి ఒక ఎంపిక కమిటీ-

(i) ప్రత్యక్ష నియామకము ద్వారా గాని;

లేదా

(ii) వ్యాసంగ పురోగమన పథకము క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలన గాని;

– ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచింపబడినట్లుగా, యుజిసి, ఎఐసిటిఇ మొదలగునటువంటి సంబంధిత క్రమబద్ధీకరణ నికాయము ద్వారా జారీచేయబడిన నిబంధనలకు అసంగతము కానట్టి విధముగా ఏర్పాటు చేయబడవలెను."

అనుసూచికి సవరణ. 2008లోని 31వ చట్టము.

4. డా॥ వై.ఎస్.ఆర్. ఆర్కిటెక్చర్ మరియు లలితకళల విశ్వవిద్యాలయ చట్టము, 2008కి గల అనుసూచిలో ఉపశీర్షిక "II. విశ్వవిద్యాలయ ప్రాధికార సంస్థలు", క్రింద ఖండము "V"కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను. అదేదనగా,-

"V. ఎంపిక కమిటీ : విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకమునకు సంబంధించి ఒక ఎంపిక కమిటీ-

(i) ప్రత్యక్ష నియామకము ద్వారా గాని;

లేదా

(ii) వ్యాసంగ పురోగమన పథకము క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలన గాని;

– ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచింపబడినట్లుగా, యుజిసి, ఎఐసిటిఇ మొదలగునటువంటి సంబంధిత క్రమబద్ధీకరణ నికాయము ద్వారా జారీచేయబడిన నిబంధనలకు అసంగతము కానట్టి విధముగా ఏర్పాటు చేయబడవలెను."

17, 40, 41 మరియు 42 పరిచ్ఛేదములకు సవరణ. 2016లోని 13వ చట్టము.

5. డా॥ అబ్దుల్ హఖ్ ఉర్దూ విశ్వవిద్యాలయ చట్టము, 2016లో,-

(i) 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో తరగతి-I పదవిరీత్యా సభ్యులు క్రింద, ఖండములు (బి) మరియు (సి)లకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"(బి) ఉన్నత విద్యా శాఖలోని ప్రభుత్వ కార్యదర్శి లేదా ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ఉన్నత విద్యాశాఖలోని ఒక అధికారి;

(సి) ఆర్థిక శాఖలోని ప్రభుత్వ కార్యదర్శి లేదా ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ఆర్థిక శాఖలోని ఒక అధికారి;"

(ii) 40వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(4) విశ్వవిద్యాలయము యొక్క అధ్యాపకుల నియామకము కొరకు అర్హతలు మరియు ఎంపిక నిర్ణయ ప్రమాణాలు-

(i) ప్రత్యక్ష నియామకము ద్వారా గాని;

లేదా

(ii) వ్యాసంగ పురోగమన పథకము క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలన గాని;

- ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచింపబడినట్లుగా, యుజిసి, ఎఐసిటిఇ మొదలగునటువంటి సంబంధిత క్రమబద్ధీకరణ నికాయము ద్వారా జారీచేయబడిన నిబంధనలకు అసంగతము కానట్టి విధముగా ఏర్పాటు చేయబడవలెను."

(iii) 41, మరియు 42వ పరిచ్ఛేదములలో, "తన నిబంధనలలో విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమీషన్ (యుజిసి)చే విహితపరచబడిన", అను పదములు మరియు పదబంధములకు బదులుగా "యుజిసి, ఏఐసిటిఇ మొదలగునటువంటి సంబంధిత క్రమబద్ధ నియామకముచే జారీచేయబడిన నిబంధనలకు అసంగతము కాకుండా ఆయా సమయాలో ప్రభుత్వముచే అధిసూచించబడిన" అను పదములు మరియు పదబంధములను ఉంచవలెను.

6. క్లస్టర్ విశ్వవిద్యాలయ (కర్నూలు) చట్టము, 2019లో,- 17, 41 మరియు 42 పరిచ్ఛేదములకు సవరణ. 2020లోని 13వ చట్టము.

(i) 17వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండములు (బి) మరియు (సి)లకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"(బి) ఉన్నత విద్యా శాఖలోని ప్రభుత్వ కార్యదర్శి లేదా ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ఉన్నత విద్యా శాఖలోని ఒక అధికారి (పదవీరీత్యా);

(సి) ఆర్థిక శాఖలోని ప్రభుత్వ కార్యదర్శి లేదా ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడిన ఆర్థిక శాఖలోని ఒక అధికారి (పదవీరీత్యా);"

(ii) 41వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (7)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(7) విశ్వవిద్యాలయము యొక్క అధ్యాపకుల నియామకము కొరకు అర్హతలు మరియు ఎంపిక నిర్ణయ ప్రమాణాలు-

(i) ప్రత్యక్ష నియామకము ద్వారా గాని;

లేదా

(ii) వ్యాసంగ పురోగమన పథకము క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలన గాని;

- ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచింపబడినట్లుగా, యుజిసి, ఎఐసిటిఇ మొదలగునటువంటి సంబంధిత క్రమబద్ధీకరణ నికాయముల ద్వారా జారీచేయబడిన నిబంధనలకు అసంగతము కానట్టి విధముగా ఏర్పాటు చేయబడవలెను."

(iii) 42వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకమునకు సంబంధించి ఒక ఎంపిక కమిటీ-

(i) ప్రత్యక్ష నియామకము ద్వారా గాని;

లేదా

(ii) వ్యాసంగ పురోగమన పథకము క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలన గాని;

- ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచింపబడినట్లుగా, యుజిసి, ఎఐసిటిఇ మొదలగునటువంటి సంబంధిత క్రమబద్ధీకరణ నికాయము ద్వారా జారీచేయబడిన నిబంధనలకు అసంగతము కానట్టి విధముగా ఏర్పాటు చేయబడవలెను."

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయముల చట్టములు కొన్నింటిలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు మరియు సహాయ ప్రొఫెసర్ల నియామకమునకు సంబంధించి విహితపరచిన ఎంపిక కమిటీ ఏర్పాటు ఒకే విధంగా లేదు మరియు అది యుజిసి, ఏఐసిటిఇ మొదలగు నటు వంటి సంబంధిత క్రమబద్ధ నికాయములచే ఆయా సమయాలలో జారీచేసిన సంబంధిత నిబంధనలతో సంగతముగా ఉండాలి.

ఆ విధంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయముల ఉన్నత విద్యలో ప్రమాణాలను పాటించుటకుగాను ప్రభుత్వం, ప్రత్యక్ష నియామకము ద్వారా గాని లేదా వ్యాసంగ పురోగమన పథకం (సిఏఎస్) క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలనగాని విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకము, యుజిసి, ఏఐసిటిఇ మొదలగు నటువంటి సంబంధిత క్రమబద్ధ నికాయములచే జారీచేయబడిన నిబంధనలకు అసంగతముగా కాకుండా ఆయా సమయాలలో ప్రభుత్వముచే అధిసూచించబడినట్లుగా తగిన విధముగా ఏర్పాటు చేసిన ఎంపిక కమిటీల ఎంపికల ఆధారంగా ఉండవలెనని ఉద్దేశిస్తున్నది.

అంతేకాకుండా, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయములకు చెందిన వివిధ చట్టములు, పదవీరీత్యా సభ్యులుగా ఉన్నత విద్య మరియు ఆర్థిక శాఖలలోని ప్రభుత్వ కార్యదర్శులతో కార్యనిర్వాహక మండళ్ళ ఏర్పాటును విహితపరచినవి. అయితే, కొన్ని చట్టములలో, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991లో వలే కాకుండా, కార్యదర్శి స్థానంలో శాఖకు చెందిన అధికారిని నామనిర్దేశము చేయుటకు నిబంధన ఏదీ లేదు.

పై దృష్ట్యా, ప్రభుత్వము సందిగ్ధతను తొలగించడానికై చట్టములలోని సంబంధిత పరిచ్ఛేదములు/అనుసూచిలను సవరించడానికి మరియు ప్రత్యక్ష నియామకము ద్వారాగాని లేదా సిఏఎస్ క్రింద ఎంపిక ద్వారా పదోన్నతి వలనగాని విశ్వవిద్యాలయ అధ్యాపకుల నియామకము కొరకు ఎన్నిక కమిటీలను ఏర్పాటు చేయుటలో ఏకరూపతను తీసుకురావడానికి మరియు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయముల కార్యనిర్వాహక మండళ్ళకు ఉన్నత విద్య మరియు ఆర్థిక శాఖలలో అధికారుల నామనిర్దేశము కొరకు వీలు కల్పించడానికై ఏకరూపతను తీసుకురావడానికి కూడా ఉద్దేశిస్తున్నది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

బొత్స సత్యనారాయణ,
విద్యాశాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించి వివరణ

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టముల (సవరణ) బిల్లు, 2022లోని ఖండములు 1(2), 2, 3, 4, 5 మరియు 6 వాటిలో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు నియమములను చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి. అట్లు చేయబడిన నియమములు లేక జారీచేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

బొత్స సత్యనారాయణ,
విద్యాశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టముల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**బొత్స సత్యనారాయణ,**
విద్యాశాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

---

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.